క్లుప్తంగా

కైవల్య రథం వితరణ



కాశీబుగ్గ: పలాస జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న లలితా అనాథ ఆశ్రమానికి మందస వైశ్యసంఘ అధ్యక్షుడు ఇప్పిలి వెంకటేశ్వర రావు, వడ్డి చంద్రశేఖర్, కిల్లంశెట్టి నరేష్, మద్ది రమేష్, వూన రమేష్, దేవరశెట్టి కామేశ్వరరావుతో పాటు మందస వాసవి కన్యకాపరమేశ్వరి సంఘ సభ్యులు రూ.7లక్షలు విలువైన కై వల్యరథం వితరణగా అందించారు. కార్యక్రమంలో ఆశ్రమాధిపతి సువ్వారి చిన్నికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మొక్కలతోనే ఆరోగ్యం



మొక్కలు నాటుతున్న టెక్కలి వెటర్నరీ డీడీ జయరాజ్ తదితరులు

కోటబొమ్మాళి: ప్రతి గ్రామంలో మొక్కలు పెంచి ఆరోగ్యంగా ఉండాలని టెక్కలి వెటర్నరీ డీడీ వి.జయరాజ్ అన్నారు. సోమవారం కోటబొమ్మాళి వెటర్నరీ ఆస్పత్రిలో సర్పంచ్ కాళ్ల సంజీవరావుతో కలిసి ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరైన మొక్కలు నాటారు. కార్యక్రమంలో వెటర్నరీ ఏడీ మంద లోకనాథం, వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ దుంగ శిమ్మన్న, ఉప సర్పంచ్ అనపాన బాలకృష్ణ, వార్డు సభ్యులు బోయిన కృష్ణారావు, కె.అప్పలరాజురెడ్డి పాల్గొన్నారు.

ఆటో యూనియన్ నూతన కార్యవర్గం ఎంపిక



నూతన కార్యవర్గ సభ్యులను అభినందిస్తున్న ఆటో కార్మికులు

ఇచ్ఛాపురం: భగవతి శ్రీస్వేచ్ఛావతి ఆటో ఓనర్స్ అండ్ డ్రైవర్స్ సంఘం నూతన కార్యవర్గాన్ని సోమవారం ఆటో యూనియన్ కార్మికులు ఎన్నుకున్నారు. సంతపేట వద్ద యూనియన్ భవనంలో జరిగిన ఎన్నికలో అధ్యక్షుడిగా ఉలాసి యర్రయ్య, ఉపాధ్యక్షుడిగా డబ్బూరి ముకుందరావు, కార్యదర్శిగా పైల కేశరావు, సహాయ కార్యదర్శిగా జె.కుమార్, కోశాధికారిగా పి.తిరుమలను ఆటో యూనియన్ సభ్యులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మాజీ కార్యవర్గ సభ్యులు, ఆటో యూనియన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

అభివృద్ధికి పెద్దపీట



రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న పేరాడ తిలక్

నందిగాం: ప్రతి గ్రామంలో మౌలిక సదుపాయాలు కల్పించంలో భాగంగా సీసీ రోడ్లు నిర్మిస్తున్నట్లు రాష్ట్ర కళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్ అన్నారు. హరిదాసుపురంలో సీసీ రహదారి పనులకు సోమవారం ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తి, స్థానిక నాయకులు కణితి నారాయణమూర్తి, కణితి రామచంద్రుడుతో కలిసి తిలక్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం జగన్మోహన్‌రెడ్డి సంక్షేమంతో పాటే అభివృద్ధి చేస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో చిన్ని జోగారావు, కణితి కేశవరావు, భాస్కరరావు, వెంకటరావు, క్రాంతి, కేశవరావు సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

ముగిసిన తల్లిపాల వారోత్సవాలు



ఇచ్ఛాపురంలో ర్యాలీలో పాల్గొన్న ఎంపీపీ పుష్ప, మున్సిపల్ చైర్‌పర్సన్ రాజలక్ష్మి

ఇచ్ఛాపురం రూరల్/కంచిలి/వజ్రపుకొత్తూరు రూరల్/కాశీబుగ్గ: ఐసీడీఎస్ ఆధ్వర్యంలో వారం రోజుల పాటు నిర్వహించిన తల్లిపాల వారోత్సవాలు సోమవారంతో ముగిశాయి. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమాల్లో వక్తలు పాల్గొని తల్లిపాల ఆవశ్యకతను, పౌష్టికాహార ప్రాధాన్యతను వివరించారు.

సమాఖ్యలు ఆర్థికంగా ఎదగాలి

ఇచ్ఛాపురం రూరల్: స్వయం సహాయక సంఘాలు, సమాఖ్యలు ఆర్థికంగా, స్వతంత్రంగా, సుస్థిరంగా ఎదిగేందుకు కృషి చేయాలని ఏపీఎం సనపల ప్రసాదరావు అన్నారు. సోమవారం ఇచ్ఛాపురం మండల మహిళా సమాఖ్య భవనంలో వీవో, ఎంఎస్‌లకు వర్క్‌షాపు నిర్వహించారు. పొదుపు, రుణాల నిర్వహణ, బీమా తదితర అంశాలపై అవగాహన కల్పించారు.



● చీరకట్టే శ్రీరామరక్ష..

ఖరీఫ్ సీజన్‌లో వరినాట్లుకు రైతులు సిద్ధమవుతున్నారు. ఈ తరుణంలో అందివచ్చిన వరినారును మూగజీవాలు, చీడపీడల నుంచి రక్షించుకునేందుకు రైతులు పొలం చుట్టూ పాత చీరలను చుడుతున్నారు. పలాస మండలం రేగులపాడు, చీపురపల్లి గ్రామాల మధ్య పంటపొలంలో ఈ దృశ్యం కనిపించింది. - కాశీబుగ్గ

● జ్ఞాపకాల ఒడిలో..

కాశీబుగ్గ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1985–86 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు ఆత్మీయ కలయిక ఏర్పాటు చేసుకున్నారు. ఆనాటి జ్ఞాపకాలను ఒకరితో ఒకరు పంచుకున్నారు. ప్రస్తుతం స్థిరపడిన వృత్తులు, కుటుంబ సభ్యుల వివరాలను ఒకరితో ఒకరు చెప్పుకుని సందడి చేశారు. - కాశీబుగ్గ



● నా భూమి.. నా దేశం



స్వాతంత్య్ర దినోత్సవం పురస్కరించుకుని అమరవీరులకు గుర్తుగా ప్రతి గ్రామంలో మొక్కలు నాటే కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా సోమవారం టెక్కలి మండలం కె.కొత్తూరులో 'నా భూమి నా దేశం' కార్యక్రమం పేరిట మొక్కలు నాటారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త దువ్వాడ వాణి, ఎంపీపీ ఆట్ల సరోజనమ్మ, సర్పంచ్ మొర్రి శంకర్, దేవాంగ కార్పొరేషన్ డైరెక్టర్ మొర్రి దీప్తి, సర్పంచ్‌లు వి.తవిటయ్య, కె.కామేశ్వరరావు, జి.మోహన్‌రెడ్డి, నాయకులు డి.మసేన్‌రెడ్డి, బి.భాస్కరరావు, బి.బైరాగి, పి.శ్రీను, డి.ప్రకాశ్, బి.పావని, ఎం.ప్రసాద్, కె.చంటి, గణపతి, వి.అప్పన్న, ఎన్.ఆనంద్, ఏపీఓ బి.హరిప్రసాద్, పంచాయతీ కార్యదర్శి కె.చంద్రరావు పాల్గొన్నారు. -టెక్కలి

పారదర్శకంగా జగనన్న భూ సర్వే



పట్టాలు పంపిణీ చేస్తున్న మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు

- ప్రతిఒక్కరికీ సొంత ఇంటి హక్కు
- శాశ్వత భూ హక్కు పత్రాల పంపిణీలో మంత్రి సీదిరి అప్పలరాజు
- రూ.35లక్షలతో పొల్లాడ- దబ్బలపాడు- సైలాడ రోడ్డు పనులకు శంకుస్థాపన



పొల్లాడ వద్ద బీటీ రహదారికి శంకుస్థాపన చేస్తున్న దృశ్యం

వజ్రపుకొత్తూరు: జగనన్న శాశ్వత భూ హక్కు- భూ రక్ష పథకం పూర్తిగా పారదర్శకమని , సామాన్యుడికి సైతం సమగ్ర భూ హక్కులు కల్పించిన ప్రభుత్వం మనదని రాష్ట్ర పశుసంవర్ధక, పాడి పరిశ్రమ, మత్స్య శాఖ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. సోమవారం వజ్రపుకొత్తూరు మండలం సైనూరు పంచాయతీలో సర్పంచ్ అట్టాడ గోవిందరావు(గోపి) అధ్యక్షతన రూ.35 లక్షలతో నిర్మిస్తున్న బీటీ రహదారికి పొల్లాడ వద్ద శంకుస్థాపన చేశారు. అనంతరం దబ్బలపాడులో 31 ఇళ్లకు సంబంధించిన శాశ్వత భూ హక్కు పట్టాలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇచ్చిన హామీ ప్రకారం పొల్లాడ–దబ్బలపాడు–సైలాడ రహదారి నిర్మిస్తున్నట్లు చెప్పారు. రెండు వారాల్లో పనులు పూర్తి చేసి పలాస- టెక్కలి నియోజకవర్గాల ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు. రహదారుల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. స్వామిత్వ పథకంలో భాగంగా గ్రామ కంఠంలో ఉన్న ప్రతిఇంటికీ శాశ్వత హక్కును కల్పించేందుకు సమగ్ర భూ సర్వే చేపట్టారని తెలిపారు. దబ్బలపాడు గ్రామాన్ని భూ సర్వేలో పైలట్ ప్రాజెక్టుగా తీసుకుని సర్వే పూర్తి చేయడం సంతోషంగా ఉందన్నారు. గతంలో ఏ ప్రభుత్వానికీ సాధ్యంకాని ఈ భూ సర్వే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రాధాన్యత అంశంగా తీసుకున్నారని చెప్పారు. గ్రామ కంఠానికి సైతం హక్కులు కల్పించడంతో ఇంటిని, స్థలాన్ని క్రయ, విక్రయాలు చేసుకునేందుకు వీలు కలుగుతుందన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి పాలిన శ్రీనివాసరావు, నియోజకవర్గ సీనియర్ నాయకుడు, ప్రణాళికా సంఘం జిల్లా మాజీ అధ్యక్షుడు హనుమంతు వెంకటరావుదొర, మండల ప్రత్యేక ఆహ్వానితుడు ఉప్పరపల్లి ఉదయ్‌కుమార్, టెక్కలి డీఎల్‌పీఓ ఐ.వి.రమణ, ఎంపీడీఓ సీహెచ్.ఈశ్వరమ్మ, ఉప తహసీల్దార్ వి.గిరిరాజ్, స్థానిక ఎంపీటీసీ సభ్యుడు గుంటు మాకయ్య, సైలాడ ఎంపీటీసీ సభ్యుడు పిన్నింటి జయరాం, పార్టీ మండల మహిళా విభాగం అధ్యక్షురాలు గంగెట్ల గున్నమ్మ, ఎంఎంఎస్ అధ్యక్షురాలు జల్లు ఉషారాణి, సచివాలయ కన్వీనర్ మార్పు రవికుమార్, పాతటెక్కలి సర్పంచ్ టి.సుశీల, గ్రామ పెద్దలు ప్రగడ మల్లేష్, అశోక్, మోహనరావు, మాజీ సర్పంచ్ గౌడ కేశవరావు, టంకాల ఈశ్వరరావు, ఎం.ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు



లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు వివరిస్తున్న దువ్వాడ వాణి

టెక్కలి రూరల్: అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయమని టెక్కలి నియోజకవర్గ ఇన్‌చార్జి దువ్వాడ వాణి అన్నారు. సోమవారం టెక్కలి సచివాలయం-1 పరిధిలోని వెంకటేశ్వర కాలనీలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు అందిన సంక్షేమ పథకాల లబ్ధిని వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో ఎన్నడు లేనివిధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అనేక ప్రభుత్వ పథకాలు ప్రవేశపెట్టారని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ ఆట్ల సరోజినమ్మ, పీఏసీఎస్ చైర్మన్ సత్తారు సత్యం, ఎంపీటీసీ యర్ర సుజాత, మండల ప్రత్యేక ఆహ్వానితుడు ఎస్.శంకర్, పార్టీ నాయకులు గుజ్జు మోహన్‌రెడ్డి, పొందర శ్రీను, యర్ర అనంతయ్య, కె.కామేష్, బి.రామకృష్ణ, గండి అప్పలరెడ్డి, పోలయ్య, శ్రీను, జీవన్ పాల్గొన్నారు.

సంక్షిప్తంగా..

ఆరుగురు పేకాటరాయుళ్ల అరెస్టు

కోటబొమ్మాళి: దుప్పలపాడు సమీపంలోని మామిడితోటలో పేకాట శిబిరంపై కోటబొమ్మాళి పోలీసులు సోమవారం దాడి చేశారు. పేకాట ఆడుతున్న ఆరుగురిని అరెస్టు చేశారు. వీరి వద్ద నుంచి రూ.55 వేలు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్‌ఐ షేక్ మహమ్మద్ అలీ తెలిపారు.

వైద్య శిబిరానికి స్పందన

నందిగాం: స్థానిక అంబేడ్కర్ జంక్షన్ వద్ద జేసీఎస్ కన్వీనర్ జడ్యాడ జయరాం ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. సర్పంచ్ జడ్యాడ రమణమ్మ శిబిరాన్ని ప్రారంభించగా రాగోలు జెమ్స్ ఆస్పత్రి వైద్యులు 250 మందిని పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

అభివృద్ధికి కలిసి ముందుకు సాగుదాం

కవిటి: మండల పరిషత్ అభివృద్ధిలో ఉమ్మడిగా ముందుకు సాగుదామని పరిపాలనాధికారి కె.శ్రీనివాసరెడ్డి అన్నారు. ఇటీవల పదోన్నతిపై కవిటి మండల పరిషత్‌కు పరిపాలనాధికారిగా విధుల్లో చేరిన కె.శ్రీనివాసరెడ్డిని మండల పంచాయతీ కార్యదర్శుల సంఘం ప్రతినిధులు కలిసి పుష్పగుచ్ఛాన్ని అందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఈఓపీఆర్‌డీ శివాజీ పాణిగ్రాహి తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీ



ఉపకరణాలు అందిస్తున్న ఎంఈఓ లక్ష్మణరావు

మందస: హరిపురం భవిత కేంద్రంలో సోమవారం ప్రత్యేక అవసరాల విద్యార్థులకు మండల విద్యాశాఖాధికారి కె.లక్ష్మణరావు ఉపకరణాలను అందజేశారు. అనంతరం విద్యార్థులు, తల్లిదండ్రులతో ఎంఈఓ మాట్లాడుతూ ప్రత్యేక అవసరాల పిల్లలకు ఫిజియోథెరపీ చేయిస్తున్నామన్నారు. సమగ్ర శిక్ష అభియాన్ ఆధ్వర్యంలో ఉపకరణాలను అందజేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ చైర్మన్ వారణాసి కళా, ఐఈడీ కిల్లి ప్రసాదరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సాయం చేయాలని వినతి

కంచిలి: మండపల్లిలో సీతయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వృద్ధాశ్రమం నిర్వాహకులు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కలెక్టర్ శ్రీకేష్ బి.లాఠకర్‌ను సోమవారం కలిశారు. గ్యాస్ సిలిండర్లు, 104 సర్వీసు సౌకర్యం కల్పించాలని నిర్వాహకుడు గుళ్ల రమేష్ కోరారు. దీనికి కలెక్టర్ సానుకూలంగా స్పందించి, ఆయా శాఖల అధికారులకు ఆదేశాలు జారీచేశారు.

పీడీఎస్ బియ్యం వేలం

కంచిలి: జప్తు చేసిన పీడీఎస్ బియ్యాన్ని ఈ నెల 18న కంచిలి ఎంఎల్ఎస్ పాయింట్ వద్ద సాయంత్రం 4 గంటలకు బహిరంగ వేలం వేస్తున్నట్లు తహశీల్దార్ ఎస్.హైమావతి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మఠం సరియాపల్లి పంచాయతీ నారాయణబట్టికి చెందిన బుడ్డెపు అప్పన్న ఇంటివద్ద అక్రమంగా నిల్వ ఉంచిన 21.30 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని 2022 జూలై 8న జిల్లా విజిలెన్స్ అధికారులు, రెవెన్యూ శాఖ వారు సంయుక్తంగా తనిఖీలు చేపట్టారు. అతనిపై 6ఎ కేసు నమోదు చేసి బియ్యాన్ని సీజ్ చేసినట్లు తెలిపారు.

వైఎస్సార్ బీమా సాయం అందజేత



సుజాతకు సాయం అందజేస్తున్న దృశ్యం

పలాస : మండలంలోని కేదారిపురం గ్రామానికి చెందిన కొర్ర సుజాతకు వైఎస్సార్ బీమా పథకం కింద రూ.10వేలు ఆర్థిక సహాయాన్ని సోమవారం అందజేశారు. సుజాత భర్త ఆనంద్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో ప్రభుత్వం తాత్కాలిక ఖర్చుల నిమిత్తం ఈ సహాయాన్ని సర్పంచ్ ధనుంజయరావు చేతుల మీదుగా అందించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఫల్గుణరావు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

పంటకోత ప్రయోగాలపై అవగాహన

సోంపేట: మండలంలోని గ్రామ రెవెన్యూ అధికారులకు, గ్రామ వ్యవసాయ సహాయకులకు పంటకోత ప్రయోగాలపై పూర్తి స్థాయి అవగాహన కలిగి ఉండాలని తహసీల్దార్ సత్యనారాయణ, వ్యవసాయాధికారి బి.నర్సింహమూర్తి అన్నారు. ఈ మేరకు సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో ఈక్రాప్ నమోదు, పంటకోత ప్రయోగాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఉద్యాన శాఖాధికారి మాధవీలత తదితరులు పాల్గొన్నారు.

ట్రిపుల్ రైడింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి

టెక్కలి రూరల్: టెక్కలిలో ఇటీవల ట్రిపుల్ రైడింగ్ కేసులపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. టెక్కలి ఎస్‌ఐ-2 రమేష్‌బాబు సోమవారం తెంబూర్ రోడ్డు జంక్షన్ వద్ద వాహన తనిఖీలు నిర్వహించారు. పలువురికి అపరాధ రుసుం విధించారు.

సమస్యలు పరిష్కరించాలని వినతులు



తహసీల్దార్ పాపారావుకు వినతులు అందిస్తున్న దృశ్యం

మందస: మందసలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో పలు సమస్యలను పరిష్కరించాలని ప్రజాప్రతినిధులు, నాయకులు తహసీల్దార్ బడే పాపారావు, వ్యవసాయాధికారి జి.నాగరాజులకు వినతిపత్రాలను అందజేశారు. జిల్లుండ పంచాయతీ డిమిరియాలో స్కూల్ భవనం శిథిలావస్థకు చేరుకుందని, భవనాలు నిర్మించి, ప్రహరీ, మరుగుదొడ్లు నిర్మించాలని వైఎస్సార్ సీపీ నాయకురాలు, సర్పంచ్ చింతాడ శ్రీకావ్య కోరారు. మందస, ఉమాగిరి, పితాతొళి, భైరిసారంగపురం, జిల్లుండ, గోవిందపురం, సొండిపూడి తదితర గ్రామాలకు సంబంధించి సుమారు 2వేల ఎకరాలకు సాగునీరు అందిస్తున్న సునాముది ఎడమ కాలువ ఛత్రపురం వద్ద నీరు నిలిచిపోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. రట్టి వల్లభనారాయణస్వామికి చెందిన దేవాదాయ భూములు 46 ఎకరాలకు సంబంధించి, అప్పటి ఈఓ హయాంలో కోర్టు తీర్పు ప్రకారం రైతులకు న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ కణితి కృష్ణారావు, హౌసింగ్ ఏఈ గార రామ్మోహనరావు, మహేంద్ర రైతు సంఘం అధ్యక్షుడు బెస్త కామేశ్వరరావు, వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు శిస్టు బాపూజీ తదితరులు పాల్గొన్నారు.

భూ సమస్యలు పరిష్కరించండి



టెక్కలి సబ్ కలెక్టర్ కార్యాలయం స్పందనలో వినతులు స్వీకరిస్తున్న పరిపాలనాధికారి రాజమోహన్.

టెక్కలి: సంతబొమ్మాళి మండలం ఇజ్జువరం పరిధిలో సర్వే నంబరు 350–1లో 35 సెంట్ల భూమికి సంబంధించిన సమస్యను పరిష్కరించాలని చింతాడ విమల విన్నవించారు. సోమవారం టెక్కలి సబ్ కలెక్టర్ కార్యాలయంలో పరిపాలనాధికారి బి.రాజమోహన్ నిర్వహించిన స్పందన కార్యక్రమానికి 15 వినతులు అందాయి. మెళియాపుట్టి మండలం తూముకొండ రామచంద్రాపురంలో సర్వే నంబరు 11–3లో 1.25 సెంట్ల భూ సమస్యను పరిష్కరించాలని ఎస్.దేముడు విన్నవించారు. టెక్కలి గందరగోళంవీధిలో మరమ్మతులకు గురైన మంచినీటి బోరును వినియోగంలోకి తీసుకురావాలని కొమ్ము లక్ష్మణరావు విన్నవించారు.

ఘనంగా కడియాల ప్రకాష్ జన్మదిన వేడుకలు



ప్రకాష్‌కు కేక్ తినిపిస్తున్న వైస్ ఎంపీపీ పూడి నేతాజీ

కవిటి: మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు, కవిటి ఎంపీపీ కడియాల పద్మ భర్త కడియాల ప్రకాష్ జన్మదిన వేడుకలు శిలగాంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. పలువురు ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, వైఎస్సార్ సీపీ సోషల్ మీడియా ప్రతినిధులు ప్రకాష్‌ను కలిసి పుష్పగుచ్ఛాల్ని అందించి శుభాకాంక్షలు తెలిపారు. వైస్ ఎంపీపీలు పూడి నేతాజీ, కర్రి గోపయ్య, ఏఎంసీ చైర్మన్ నూతలపాటి బాబూరావు, వైస్ చైర్మన్ వై.సీలయ్య, వ్యవసాయ సలహా మండలి కన్వీనర్ దువ్వు కృష్ణారెడ్డి సమక్షంలో కేక్ కట్ చేశారు.

డీడీ కార్యక్రమానికి ఇద్దరు నాట్యకారుల ఎంపిక

ఇచ్ఛాపురం: దూరదర్శన్ చానెల్‌లో నిర్వహించనున్న బ్రిగేడ్ డ్యాన్స్ కార్యక్రమానికి పట్టణానికి చెందిన స్వేచ్ఛా నృత్యతరంగిణి కూచిపూడి, భరతనాట్యం జానపద నాట్య శిక్షణాలయం నుంచి ఇద్దరు విద్యార్థులు ఎంపికైనట్లు ప్రోగ్రాం డైరెక్టర్ ఆర్.రవీంద్ర సమాచారం అందించారని ఆకాడమీ అధ్యక్షుడు కె.గోవిందరావు తెలిపారు. ఈ మేరకు సోమవారం నాట్యకారులు మంగి దివ్య, కరణం కుమార్‌లను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో అకాడమీ కోశాధికారి దాలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

వార్డు మెంబర్ల ఎన్నికలకు నోటిఫికేషన్

ఇచ్ఛాపురం రూరల్: మండలంలో గతంలో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో అనివార్య కారణాల వల్ల నిలిచిపోయిన వార్డు సభ్యుల ఎన్నికలను మళ్లీ నిర్వహించేందుకు నోటిఫికేషన్ విడుదలైనట్లు ఈఓపీఆర్‌డీ కె.రామారావు తెలిపారు. పాయితారి–1వ వార్డు(ఎస్టీ), కీర్తిపురం–1వ వార్డు(ఓసీ), కేశపురం–11వ వార్డు(బీసీ జనరల్)కు ఎన్నికలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అర్హులైన అభ్యర్థులు నామినేషన్లను ఆగస్టు 10లోగా సమర్పించాలని, 11న పరిశీలన, 19న ఎన్నికలు, అదే రోజున కౌంటింగ్ జరపనున్నామని తెలిపారు.

కంచిలి: మండలంలో ఖాళీగా ఉన్న పంచాయతీ వార్డులకు ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ విడుదల చేసిందని ఎంపీడీఓ చల్లా శ్రీనివాసరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. మండపల్లిలో ఒకటో వార్డు, ముండ్లలో పదో వార్డు, , జాడుపూడిలో 7వ వార్డు, శాసనాంలో 2వ వార్డుకు ఎన్నికలలు నిర్వహించాల్సి ఉందన్నారు.

కొత్త రేషన్‌కార్డుల పంపిణీ

కోటబొమ్మాళి: మండలంలోని కొత్తపల్లి సచివాలయంలో సోమవారం 13 కుటుంబాలకు కొత్తగా మంజూరైన రేషన్‌కార్డులను సర్పంచ్ బొమ్మాళి రాము, ఎంపీటీసీ పంకు రామం సోమవారం పంపిణీ చేశారు.

కార్యక్రమంలో వీఆర్‌ఓ పి.లావణ్య, పంచాయతీ కార్యదర్శి కె.కృష్ణారావు, సచివాలయ కన్వీనర్ దుబ్బ సింహాచలం పాల్గొన్నారు.

గద్దర్ మృతి తీరని లోటు



సోంపేట: గద్దర్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న జైభీమ్ సేన ప్రతినిధులు



కాశీబుగ్గ: గద్దర్‌కు నివాళులు అర్పిస్తున్న ఉద్దాన కళాకారులు

సోంపేట: ప్రజా ఉద్యమకారుడు, విప్లవ వాగ్గేయకారుడు గద్దర్ మృతి నేటి సమాజానికి తీరని లోటని జైభీమ్ సేన సంఘం ప్రతినిధులు పేర్కొన్నారు. సోంపేట పట్టణంలో జైభీమ్ సేన ఆధ్వర్యంలో సోమవారం గద్దర్ సంతాప సభ నిర్వహించారు. సమాజ సంక్షేమానికి గద్దర్ చేసిన సేవలు కొనియాడారు. కార్యక్రమంలో జైభీమ్ సేన అధ్యక్షుడు డాక్టర్ నగిరి మోహనరావు, ప్రతినిధులు చింత ప్రకాశరావు, జి.శ్రీకాంత్, డి.హర్షవర్ధన్, ఎం.పూర్ణచంద్రుడు, బుష్కా ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కాశీబుగ్గ: కాశీబుగ్గ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం ప్రజాగాయకుడు గద్దర్‌కు ఘన నివాళులు అర్పించారు. ఉద్దాన సాహితీ అధ్యక్షుడు లండ రుద్రమూర్తి అధ్యక్షతన జరిగిన సంతాపసభలో డాక్టర్ తెప్పల కృష్ణమూర్తి, బండారి కాళిదాసు, పువ్వల శివజ్యోతి, వంకల రాజారావు, చిగురువలస జగదీష్, సాలిన జోగారావు, ఉర్నాన అప్పలరాజు, లోపింటి తేజేశ్వరరావు, గుమ్మడి సాంబమూర్తి పాల్గొన్నారు.

నేడు మండల పరిషత్ సమావేశం

పలాస: పలాస మండల పరిషత్ సర్వసభ్య సమావేశం మంగళవారం ఉదయం 10.30 గంటలకు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ ఎస్.రమేష్‌నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీపీ ఉంగ ప్రవీణ అధ్యక్షతన జరగనున్న ఈ సమావేశానికి సభ్యులు, మండల స్థాయి అధికారులు హాజరు కావాలని కోరారు.

బాలిక అదృశ్యంపై ఫిర్యాదు

కంచిలి: మందస మండలం వి.జి.పురం గ్రామానికి చెందిన 17 ఏళ్ల బాలిక నెల రోజులుగా కంచిలి మండలం జెన్నాగాయి గ్రామంలో పిన్ని ఇంటి వద్ద ఉంటోంది. ఈ నెల 5న ఉదయం 11.30 గంటల సమయంలో పక్క ఇంటికి వెళ్తానని చెప్పి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు వెతికారు. ఆచూకీ దొరక్కపోవడంతో తల్లి సోమవారం పోలీసుల ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ ఎస్.బాలరాజు తెలిపారు.

పుంగనూరు ఘటన దారుణం



ఎమ్మెల్సీ నర్తు రామారావుకు వినతిపత్రం అందిస్తున్న సర్పంచ్ బద్రి ప్రకాష్

కవిటి: టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు పుంగనూరు పర్యటనను వేదికగా చేసుకుని రాష్ట్రంలో అల్లర్లు సృష్టికి వ్యవహరించిన తీరు దారుణమని ఎమ్మెల్సీ నర్తు రామారావు అన్నారు. సోమవారం కొత్తపుట్టుగలోని ఆయన నివాసంలో బి.గొనపపుట్టుగ సర్పంచ్ బద్రి ప్రకాష్, గ్రామస్తులు ఎమ్మెల్సీని కలిసి రోడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ టీడీపీ మూకల దాడిలో గాయాలైనా సంయమనం పాటించినా పోలీసుల పనితీరు ప్రశంసనీయమని అభినందించారు. రక్తమోడేలా పోలీసుల తలలు పగులగొట్టిన రక్తచరిత్ర రాష్ట్ర చరిత్రలో ఓ చీకటి అధ్యాయమని అభివర్ణించారు.

శ్రద్ధాంజలి



కీ.శే. రాళ్లపేట క్రిష్ణారావు గారు
(గురుస్వామి)
శ్రీ అయ్యప్ప దేవాలయ ధర్మకర్త
గోవిందపురం, పూండి (ఆర్.ఎస్)

	ఇ.వసంతరావు
సిహెచ్.అప్పారావు	జి.తిరుపతిరావు
కె.వైకుంఠరావు	కె.సింహాచలం
బి.రామారావు	సిహెచ్.గిరి
సిహెచ్.రేవతిపతి	బి.గణేష్
ఎ.మన్మథ	కె.మోహన్‌రావు
ఎన్.మురళి	ఎ.శంకర్

శ్రీశ్రీశ్రీ సాయిమణికంఠ నాయిబ్రాహ్మణ సేవా సంఘం శిష్య బృందం
పూండి (R.S), గోవిందపురం, వజ్రపుకొత్తూరు మండలం

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
శ్రీకాకుళం
9912220343
Office mail : sklmadvt@gmail.com